- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

మంగళవారం
24-03-2026

సంపుటి : 01 సంచిక : 2 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Namastey Mahaaprabha

Published From RANGAREDDY తెలంగాణ. RNI NO : TGTEL/26/A0738 NAMASTEY MAHAAPRABHA



## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మార్చి 23( మహాప్రభ )
బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు

-మిగతా 3 లో

## పలు కీలక బిల్లులను ఆమోదించిన క్యాబినెట్!


**విద్వేషపూరిత నేరాల నిరోధక బిల్లుకు క్యాబినెట్ ఆమోదం**

- గిగ్ వర్కర్లకు రోణగా బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షనకు చట్టం రూపొందించే ఆలోచన
- సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు

హైదరాబాద్, మార్చి 23( మహాప్రభ )
ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టాలసిన మొత్తం 10 కీలక అంశాలపై కకేబినేట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని సమాచరం. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం

-మిగతా 3 లో





## మీ దయను ఎన్నటికీ మరువం..

- కశ్మీరీల మానవతా సాయంపై ఇరాన్ స్పందన
- మహిళలు తమ వ్యక్తిగత బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలను విరాళం
- భరణాలతో పాటు సాంప్రదాయ రాగి వస్తువులు, పశువులను కూడా విరాళంగా అందచేత

శ్రీనగర్: మార్చి 23( మహాప్రభ )
యుద్ధ పీడిత ఇరాన్‌కు విరాళాలు అందజేసేందుకు కశ్మీర్ ప్రజలు ముందుకు వచ్చారు. పశ్చిమ ఆసియాలో సంఘర్షణ కారణంగా ఇరాన్‌లో ప్రభావితమైన ప్రజలకు మద్దతుగా బుద్గామ్, బారాముల్లా జిల్లాల్లో మానవతా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈద్ వేడుకల తర్వాత షియా ప్రాబల్య ప్రాంతాల వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. కశ్మీర్ ప్రజలు కేవలం డబ్బు మాత్రమే కాకుండా, బంగారం, వెండి ఆభరణాలతో పాటు సాంప్రదాయ రాగి వస్తువులు, పశువులను కూడా విరాళంగా అందించారు. కాగా, చాలా మంది మహిళలు తమ వ్యక్తిగత బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలను విరాళంగా అందజేశారు. ఒక కశ్మీరీ వితంతువు తన భర్త జ్ఞాపకార్థం 28 ఏళ్లుగా దాచుకున్న బంగారు జ్ఞాపికను విరాళంగా ఇచ్చింది. పిల్లలు కూడా తమ పొదుపు, ఈద్ డబ్బును విరాళంగా ఇచ్చారు. ఇరాన్‌లో సహాయక చర్యల కోసం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తానని బుద్గాం ఎమ్మెల్యే ముంతాజిర్ మెహదీ ప్రకటించారు. మరోవైపు కశ్మీర్ ప్రజలు అందజేసిన విరాళాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో షేర్ చేసింది.

-మిగతా 3 లో

## కొవిడ్ తరహాలో సిద్ధం కావాలి!

**పశ్చిమాసియా యుద్ధంతో ఈ వేసవిలో భారత్‌కు సవాలే**

- చర్చలు, దౌత్య మార్గాలే యుద్ధ ముగింపునకు పరిష్కారం
- లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 23( మహాప్రభ )
పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఏర్పడిన క్లిష్టమైన ప్రపంచ పరిస్థితులు చాలా కాలం పాటు కొనసాగే అవకాశం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం తెలిపారు. కొవిడ్-19 మహమ్మారి సమయంలో దేశం ఐక్యంగా నిలబడినట్లే ఇప్పుడు కూడా సంసిద్ధంగా, ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

-మిగతా 3 లో



## యుద్ధానికి బ్రేక్



- ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు వాయిదా
- సామాజిక మాధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్
- నమ్మలేం.. చర్చలే జరగలేదు : ఇరాన్ ప్రకటన
- పెదవి విప్పని ఇజ్రాయిల్... దాడులు కొనసాగింపు

3 లో



## సకాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 23( మహాప్రభ )
ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు.

-మిగతా 3 లో

## మాది గుడ్ గవర్నెన్స్ కాదు... స్మార్ట్ గవర్నెన్స్

**హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి**



- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 23( మహాప్రభ )
ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

-మిగతా 3 లో

## 2011 సెన్సస్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు!..



- చట్ట సవరణకు కేంద్రం కసరత్తు వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లు
- 2029 కన్నా ముందే అమలు చేసేందుకు యోచన

3 లో

## ఇరాన్‌పై ప్రేముంటే అక్కడికే వెళ్లిపోండి'..

- షియా ముస్లింలకు పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక..!

3 లో



# నేడే అసెంబ్లీ ముట్టడి

**వడ్డెర కులస్తుల ఆత్మగౌరవం కోసం : దేవరకొండ నియోజకవర్గం వడ్డెర కులస్తుల సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ,**



**దేవరకొండ మార్చి 23( మహాప్రభ )** మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో పొందుపరిచిన వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని వంద మంది ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశాము, ప్రభుత్వం అంటే ఎలాంటి స్పందన లేదని దేవరకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర అధ్యక్షులు ఆయిల్ మల్లు పిలుపుమేరకు మంగళవారం నాడు అసెంబ్లీ ముట్టడి చేస్తామని ఆయన చెప్పారు, వడ్డెర యువత మేలుకొని తన కర్తవ్యం తెలుసుకోవాలని, 79 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తు మన వడ్డెరలం పాదం మోపి అసెంబ్లీ గడపను తొక్కదాము రండి అని ఆయన పిలుపునిచ్చారు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి వడ్డెర బిడ్డ చేయి చేయి కలిపి అసెంబ్లీ ముట్టడి చేద్దామని మరోసారి తెలిపారు, ఏ ప్రభుత్వం వచ్చినా వడ్డెరలమైన మమ్ములను పట్టించుకోవడంలేదని అన్నారు, మాకు న్యాయం జరిగే వరకు ప్రతి నెల గ్రామాల పట్టణాల నుండి వివిధ కార్యక్రమాలు చేస్తూ ధర్నాకు దిగుతామని ఆయన డిమాండ్ చేశారు

# తీవ్ర వెన్నునొప్పి సమస్యతో
# బీటెక్ విద్యార్థి ఆత్మహత్య....!



**దుబ్బాక -మార్చి 23( మహాప్రభ )** కొంతకాలంగా వెన్నెముకకు తగిలిన గాయంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న బీటెక్ విద్యార్థి జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది, దుబ్బాక ఎస్ ఐ, కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కడతాల యాదవ రెడ్డి, వ్యవసాయం చేస్తూ భార్య,ఒక కుమార్తె, బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న కుమారుడు భాను ప్రసాద్ రెడ్డి (22) తో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రితం భాను ప్రసాద్ రెడ్డి ఒక జిమ్ సెంటర్లో వ్యాయామం చేస్తుండగా జారిపడటంతో, వెన్నుముకకు తీవ్ర గాయాలయ్యాయి, అప్పటినుంచి వెన్ను నొప్పితో యశోద, కిమ్స్ వంటి పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించిన, ఫలితం లేకపోయింది, ఈ క్రమంలో ఆదివారం కుటుంబ సభ్యులు బంధువుల శుభకార్యానికి వేరే గ్రామానికి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న భాను ప్రసాద్ రెడ్డి తరచు వేధిస్తున్న వెన్నునొప్పి సమస్యపై ఆందోళనతో జీవితం మీద విరక్తి చెంది, హాలులో సీలింగ్ ఫ్యాన్ కు కురివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు రాత్రి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు జరిగిన ఘటనను చూసి బోరుమన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సరూర్‌నగర్ ప్రజావాణి కార్యక్రమంలో
# కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్.




**సరూర్ నగర్ -23 మార్చ్ (మహాప్రభ)** సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాసరావు కలుసుకుని కొత్తపేట డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

మూసీ పరివాహక ప్రాంతంలో దోమల సమస్య మూసీ నది వద్ద భారీగా గుఱ్ఱపు డెక్కా నీటిలో పెరిగే మొక్కలు పెరిగిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. వెంటనే గుఱ్ఱపు డెక్కాను తొలగించి దోమల నివారణకై డ్రోన్ స్ప్రే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గాయత్రీపురం నుండి ఎస్ఆర్ఎల్ కాలనీ వరకు రహదారి సమస్య గాయత్రీపురం నుండి ఎస్ఆర్ఎల్ కాలనీ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. అయితే ఆ పనుల కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనివల్ల ప్రజలు నడవడానికి, వాహనాలు నడపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో కొత్త సిసి రోడ్లు మంజూరు చేయాలని, గతంలోనే కమిషనర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. కోటి రూపాయల కార్పొరేటర్ ఫండ్స్ పనులు ప్రారంభం చేయాలి ఇప్పటికే మంజూరైన రూ.1 కోటి కార్పొరేటర్ ఫండ్స్‌తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు. ఆ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ గారిని కోరారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆ యొక్క పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ , జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ , అశ్విన్ సింగ్ , తిరుమల కొత్తపేట ప్రాంత వాస్తవ్యులు కొమ్ము యాదగిరి మరియు పలు విభాగాల జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వకుంటే ఎలా బ్రతకాలి



**నారాయణఖేడ్,మార్చి 23( మహాప్రభ )** 4 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే ఎలా బ్రతకాలనీ,వేతనాలు ఇవ్వకుంటే తనకి ఆత్మహత్యే శరణ్యమని సిర్గాపూర్ మండలం గోసాయిపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని హల్ చల్ సృష్టించారు.గోసాయి పల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బాలయ్య అనేక సంవత్సరాలనుండి గ్రామంలో వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం కార్మికుడు కుటుంబంతో సహా ధర్నా నిర్వహించాడు. ఈ సందర్భంగా కార్మికుడు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలో 850కి పైగా జనాభా ఉన్నారని,గ్రామ పంచాయతీలో ఇద్దరు కార్మికులు పనిచేయాల్సి ఉండగా కేవలం ఒకరితో మాత్రమే సర్పంచ్ అన్ని పనులు చేయిస్తున్నారని,కక్షపూరితంగా గ్రామ సర్పంచ్ జీతం ఇవ్వడం లేదని ఆవేదాన్ని వ్యక్తం చేశారు.ఇకనైనా ఎంపీడీవో,ఎంపీఓలు చొరవ తీసుకొని 4 నెలల జీతాన్ని ఇప్పించాలని,లేకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు.తమ మృతికి గ్రామ సర్పంచ్,అధికారులే కారణమని అన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు మిరిదొడ్డి ఎస్ఐ, సమత



**దుబ్బాక -మార్చి 23( మహాప్రభ )** మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మిరుదొడ్డి ఎస్ఐ, సమత అన్నారు. సోమవారం అల్వాల చెప్యలా ఎక్స్ రోడ్లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆమె అన్నారు. రోడ్డుపైన వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఆర్ సి కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వం నిబంధన ప్రకారం అన్ని పత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనశీ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. మద్యం తాగి వాహనాన్ని నడిపితే వారిపైన ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎస్ ఐ, వెంట పోలీసులు రాజు, శ్రీనివాస్, బాలు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ఇందిరమ్మ ఇల్లు పండగ జోరు సాగుతుంది దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**దుబ్బాక - మార్చి 23( మహాప్రభ )** సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్, సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాధా రాములు, చందా సత్తయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు అర్జున్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, షషి, బాలకృష్ణ, స్వామి,చరణ్, వార్డు సభ్యులు భాను, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,విజయ్ పాల్ రెడ్డి,వెంకటేశం, స్వామి, రవీందర్,స్వామి, భాస్కర్, అంజి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ






**కామారెడ్డి మార్చి 23( మహాప్రభ )** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, "నీటి ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ తీసుకున్న ప్రతి వ్యక్తి: నేడు నీటిని సంరక్షించేందుకు, పొదుపుగా వినియోగించేందుకు తాము అంకితం చేస్తారని నీటిని వృథా చేయకుండా ఒక్క బొట్టు కూడా వృథా చేయకుండా చూసేందుకు తన కుటుంబ సభ్యులు కూడా నీటిని వృథా చేయకుండా చూసేలా చేస్తారని నీటిని అత్యంత విలువైన వనరుగా భావిస్తూ, తెలివిగా వినియోగిస్తారని ప్రాంతీయ ,జాతీయ స్థాయిలో ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్కరించుకొని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నీటిని పరిరక్షించడం ఎంత ముఖ్యమో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరిని నీటి వినియోగంలో జాగ్రత్త పాటించాలని, భూమి , భవిష్యత్తు తరాల కోసం నీటిని రక్షించుకోవడం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమం లో చాజాదీ మధుమోహన్, సీఈఓ చందర్, RDO వీణ, భూగర్భ జల శాఖ అధికారి సతీష్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# కొవిడ్ తరహాలో సిద్ధం కావాలి!

మొదటి తరువాయి

లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ ఇంధనం, ఎరువులు, జాతీయ భద్రత, దేశంలోని ఇతర రంగాలు, పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులపై యుద్ధ ప్రభావానికి సంబంధించిన ఆందోళనలను ప్రస్తావించారు. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరమని అన్నారు. యుద్ధంతో తీవ్ర పర్యవసనాలు ఎదురు కానున్నాయని, దీర్ఘ కాలిక ప్రభావానికి భారత్ సంసిద్ధం కావాలన్నారు.'యుద్ధంతో మొదలయ్యే మరో సవాల్.. భారత్‌లో వేసవి మొదలుకానున్నది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతల పెరుగుదలతో విద్యుత్తుకు డిమాండ్ పెరగనున్నది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని పవర్ ప్లాంట్లలో తగినన్ని బొగ్గు నిల్వలు ఉన్నాయి' అని ప్రధాని పేర్కొన్నారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని, మరో 65 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెట్రోలియం నిల్వలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఇవి గాకుండా దేశీయ చమురు కంపెనీల వద్ద కూడా నిల్వలు ఉన్నాయని ప్రధాని చెప్పారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ఒకే గొంతుక వెళ్లాలని పిలుపునిచ్చారు.

# సకాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లింపు

మొదటి తరువాయి

ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.

మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# పలు కీలక బిల్లులను ఆమోదించిన క్యాబినెట్!

మొదటి తరువాయి

సాయంత్రం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.విద్వేషపూరిత ప్రసంగాలు.. నేరాల నిరోధక బిల్లు, తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు, తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎల్అండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన పక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తరఫున లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్‌కు అప్పగించింది. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించే బాధ్యత క్యాబినెట్ సబ్‌కమిటీకి అప్పగించింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాల కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ తీర్మానించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులుగా మంత్రులు దామోదర రాజనరసింహా, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ వ్యవహరించనున్నారు.

# మీ దయను ఎన్నటికీ మరువం..

మొదటి తరువాయి

ఇరాన్ పునర్నిర్మాణం కోసం డబ్బు, ఆభరణాలను విరాళంగా ఇచ్చిన భారతీయుల 'దయ', 'మానవత్వానికి' కృతజ్ఞతలు తెలిపింది. 'మానవతా మద్దతు, హృదయపూర్వక సంఘీభావంతో ఇరాన్ ప్రజలకు అండగా నిలిచిన కశ్మీర్ ప్రజలకు మేం హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ దయ ఎప్పటికీ మరిచిపోలేం. భారత దేశానికి ధన్యవాదాలు' అని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. అయితే ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ప్రభావిత ప్రజలకు సహాయం కోసం భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం వారం కిందటే సోషల్ మీడియాలో బ్యాంకు ఖాతా వివరాలను షేర్ చేసింది. ఇరాన్ రాయబార కార్యాలయంతో పాటు అధికారిక సహాయక సంస్థల ద్వారా సేకరించిన విరాళాలు అవసరమైన వారికి పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రభావిత ఇరాన్ ప్రజలకు మద్దతుగా భారత్ నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి.

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

మొదటి తరువాయి

చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్

-- ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు వాయిదా
-- సామాజిక మాధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్
-- నమ్మలేం.. చర్చలే జరగలేదు : ఇరాన్ ప్రకటన
-- పెదవి విప్పని ఇజ్రాయిల్... దాడులు కొనసాగింపు



**వాషింగ్టన్ :మార్చి 23( మహాప్రభ )**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఇరాన్‌తో రెండు రోజులుగా సానుకూలంగా చర్చలు జరుగుతున్నాయి. అందువల్ల ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నాం.' అంటూ సోషల్ మీడియాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన పోస్టు కలకలం రేపింది. 'హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ..' అంటూ ఆయన విధించిన డెడ్‌లైన్ మరి కొన్ని గంటల్లో ముగియనుండటంతో ఏ క్షణమైనా భీకర దాడులు ప్రారంభమవుతాయని ప్రపంచమంతా ఆందోళన చెందుతున్న సమయంలో ఈ పోస్ట్ వెలువడింది. ట్రంప్ సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్'లో ప్రత్యక్షమైన ఈ పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సోమవారం సాయంత్రం ఈ ప్రకటన చేసిన తరువాత మూడుసార్లు విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఒక కీలకమైన నేతతో మాట్లాడుతున్నామని, మంచి డీల్ కుదురుతుందని, ఇజ్రాయిల్‌కు కూడా ఈ డీల్ నచ్చుతుందని చెప్పారు. అయితే, చర్చలే జరగలేదని, అటువంటి అవకాశమే లేదని ఇరాన్ ప్రకటించడంతో ట్రంప్ చేసిన ఈ ప్రకటనల వెనుక మతలబేంటన్న దానిపై రకరకాల విశ్లేషణలు వెలువడ్డాయి. ట్రంప్ మరో గేమ్‌కు తెరతీశారా... అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తగ్గట్టే ట్రంప్ పోస్ట్‌పై అమెరికా నుండి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడులు కొనసాగించింది. ట్రంప్ ప్రకటనపై పెదవి విప్పడానికి ఇజ్రాయిల్ నేతలు సిద్ధపడలేదు.

**ట్రంప్ పోస్టులో ఏముంది?**
అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఇరాన్ రెండు రోజులుగా పశ్చిమాసియాలో ఉన్న వైరం పూర్తిగా, సమగ్రంగా పరిష్కరించేందుకు చర్చలు జరుపు తున్నాం. ఇవి మంచి, ఫలప్రదమైన వాతావరణంలో జరుగుతున్నాయని తెలియచేయడం చాలా సంతోషంగా ఉంది. సమగ్రంగా, సవివరంగా, నిర్మాణాత్మక ంగా జరుగుతున్న ఈ చర్చలు ఈ వారం అంతా కొనసాగుతాయి. ఈ చర్చల సానుకూలతను, విజయాన్ని పరిగణనలోకి తీసుకొని, ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై జరిగే అన్ని సైనిక దాడులను ఐదు రోజులపాటు వాయిదా వేయాలని యుద్ధ విభాగానికి ఆదేశించాను.'

# మాది గుడ్ గవర్నెన్స్ కాదు...స్మార్ట్ గవర్నెన్స్

మొదటి తరువాయి

ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

# 2011 సెన్సస్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు!

-చట్ట సవరణకు కేంద్రం కసరత్తు
-వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లు
-2029 కన్నా ముందే అమలు చేసేందుకు యోచన



**న్యూఢిల్లీ, మార్చి 23( మహాప్రభ )**
బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ఆధారంగా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రతిపాదిత స్వరూపం ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 816కు పెరుగుతాయి. ఇందులో 273 సీట్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తారు. కొత్త సెన్సస్, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాతే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంటుందని ఈ చట్టం నిర్దేశిస్తున్నది.యితే ప్రభుత్వం మాత్రం ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించి పార్లమెంట్ దిగువ సభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు సజావుగా ఆమోదం పొందేందుకు ప్రతిపక్షాలను కూడా ప్రభుత్వం ప్రాథమికంగా సంప్రదించినట్లు తెలుస్తున్నది. క్యాబినెట్ ఆమోదం తర్వాత ముందుగా వచ్చే వారం రాజ్యసభలో సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల**
2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లుతో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల లభిస్తుంది. నియోజకవర్గాల పునర్విభజన కాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. నియోజకవర్గాల పునర్విభజనకు ముందుగానే ఈ చట్టాన్ని అమలు చేయాలంటే మరో రాజ్యాంగ సవరణ తప్పనిసరి. చట్టం ఏర్పడిన తర్వాత వచ్చే మొదటి జనాభా లెక్కల సేకరణ అనంతరం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళలకు రిజర్వేషన్‌ను అమలుచేయాలని చట్టం నిర్దేశిస్తున్నది. నియోజకవర్గాల పునర్విభజనకు అతీతంగా ఇది అమలు చేయాలంటే ఈ చట్టంలోని సెక్షన్ 5ని ప్రభుత్వం సవరించాల్సి ఉంటుంది.

ఇది పార్లమెంట్ ఉభయ సభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది ఆమోదంతోనే చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని రాజ్యాంగంలోని 368(2) అధికరణ నిర్దేశిస్తున్నది. లోక్‌సభలో 240 మంది ఎంపీలు, రాజ్యసభలో 103 మంది ఎంపీల బలం ఉన్న బీజేపీకి విపక్షాల మద్దతు లేకుండా ఈ సవరణను ఆమోదించడం సాధ్యపడదు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం విధానాలు, రోడ్డుమ్యాప్‌ను చర్చించేందుకు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతవారం కోరారు.

# ఇరాన్‌పై ప్రేముంటే అక్కడికే వెళ్లిపోండి'

## షియా ముస్లింలకు పాక్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక..!



**న్యూఢిల్లీ, మార్చి 23( మహాప్రభ )**
పశ్చిమాసియాలో ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా దాడులను ప్రపంచంలోని షియా ముస్లిం లు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్‌లోనూ షియా మత పెద్దలు ఇరాన్‌పై యుద్ధాన్ని ఖండిస్తున్నారు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వారిని ద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్‌ను చాలా ప్రేమిస్తున్నారా? అయితే.. షియా ముస్లింలంతా ఇరాన్ వెళ్లిపోవచ్చు' అని షియా వర్గాన్ని ఆయన హెచ్చరించారు. మునీర్ వ్యాఖ్యలపై మత పెద్దలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ షియా ముస్లింలపై, మత పెద్దలపై మండిపడ్డారు. ఇరాన్‌పై ఇజ్రాయేల్, అమెరికా దాడులను నిరసిస్తున్న షియాలను టార్గెట్ చేసిన ఆయన.. 'ఇరాన్‌పై అంతగా ప్రేమ ఉంటే.. ఇక్కడెందుకు ఉన్నారు. ఆ దేశమే వెళ్లిపోండి' అని అన్నారు. మునీర్ వ్యాఖ్యలను షియా ముస్లిం మతపెద్దలు తీవ్రంగా తప్పుబట్టారు.'అమెరికా, ఇజ్రాయేల్ తొత్తుగా మారిన అసిమ్ మునీర్ పాకిస్థాన్ ప్రయోజనాలను వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరుస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారు' అని షియా ఉలేమా కౌన్సిల్ పాకిస్థాన్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు అల్లామ సయ్యద్ సిబటెన్ హైదర్ సబ్జవారీ విమర్శించారు. పాకిస్థాన్‌ను విడిచి వెళ్లాల్సింది తాము కాదని.. అమెరికా, ఇజ్రాయేల్‌కు వంత పాడుతున్న మునీర్ వెళ్లాలని ఆయన ధ్వజమెత్తారు. 'మీ గురువులైన అమెరికా, ఇజ్రాయేల్‌పై అమితంగా ప్రేమ ఉంటే మీరే పాకిస్థాన్‌ను వదలి వెళ్లండి' అని అల్లామ సయ్యద్ సిబటెన్ హైదర్ సబ్జవారీ కౌంటర్ అటాక్ చేశారు.ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న షియా ముస్లింలు పాకిస్థాన్‌లో నిరసనలు తెలుపుతున్నారు. సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీని చంపడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన షియాలు మార్చి తొలివారం కరాచీలో ర్యాలీ నిర్వహించారు. అయితే.. భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో 35 మంది ప్రాణాలు కోల్పోయారు.

## సంపాదకీయం

# కల్తీ ముప్పు!



మొన్న సికింద్రాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ దాడుల్లో రెండువేల ఆరువందల కిలోల నకిలీ పన్నీర్ పట్టుబడింది. తీగలాగితే డొంక కదిలినట్టుగా దీని ఆధారంగా మరికొన్నిచోట్ల తనిఖీలు చేయగా మరో మూడువేల కిలోల పన్నీర్ దొరికింది. ఈ పన్నీర్‌ను హోటళ్లు, క్యాటరింగ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. తయారీలో రసాయనాలు, నాణ్యతలేని పదార్థాలు ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. నిన్న జియాగూడలో డెబ్బయి రెండు డ్రమ్ముల కల్తీ పచ్చడి పట్టుకున్నారు. అంతకుముందు కూడా పలుచోట్ల చేసిన సోదాల్లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, కల్తీ మిర్చిపొడి, పసుపు, గడువు ముగిసిన ఆహారపదార్థాలు పట్టుబడ్డాయి. ఈ వరుస ఘటనలతో నగరంలో ఆహారభద్రతపై ఆందోళన మొదలైంది. ఈ యాంత్రిక జీవనంలో చాలామంది హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. దీన్నే ఆసరగా చేసుకున్న అక్రమార్కులు కల్తీదందాకు యథేచ్ఛగా తెరలేపుతున్నారు. పండగ సీజన్‌లలో ఇది మరీ ఎక్కువగా ఉంటోంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఏం చేస్తోందన్నదే ఇక్కడ ప్రశ్న. ఎవరో సమాచారమిస్తే తప్ప నేరుగా పట్టుకోలేని నిద్రావస్తలో అధికార యంత్రాంగం ఉండటం శోచనీయం! ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న కల్తీ ఆహార దందాలను ప్రజల ఆరోగ్యంపై పెరుగుతున్న దాడిగానే భావించాలి. రోజువారిగా వినియోగించే ఆహారపదార్థాల్లోనే నకిలీ, కల్తీ పదార్థాలు కలిపి విక్రయించడం సామాన్య ప్రజల జీవన భద్రతకు సవాల్‌గా మారింది. పాలు, నెయ్యి, నూనెలు, మసాలాల వంటి ఎక్కువ అవసరమైన వస్తువులే కల్తీకి గురవుతున్న పరిస్థితి నెలకొంది. భారీ స్థాయిలో నకిలీ ఆహార పదార్థాలను నిల్వచేసి ఉంచడంలో కేవలం వ్యాపారుల దురాశే కాకుండా, ఇందులో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే క్రూరత్వం కూడా కనిపిస్తోంది.తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలనుకునే ఆశతో కొంతమంది నాణ్యతను పూర్తిగా పక్కనపెట్టి ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగించడం అత్యంత ప్రమాదకరం. రసాయనాలు కలిపిన పచ్చళ్లు, నిల్వ కోసం వాడే హానికర పదార్థాలు, కృత్రిమ రంగులు ఇవన్నీ శరీరంపై నెమ్మదిగా విషంలా పనిచేస్తాయి. జీర్ణసమస్యలు, కాలేయ వ్యాధులు, క్యాన్సర్ వరకు దారితీసే ప్రమాదం ఉంది. పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం కలిగిస్తాయి. ఫుడ్ పాయిజన్ కేసులు పెరగడానికి కూడా ఆహార పదార్థాలలో నాణ్యత లేకపోవడమే ప్రధాన కారణం.ఇంకా పలుచోట్ల చేసిన తనిఖీల్లో మూడు వేల కిలోల కల్తీ నెయ్యి పట్టుబడింది. పదకొండు వందల కిలోలకు పైగా కల్తీ జింజర్-గార్లిక్ పేస్ట్ స్వాధీనమైంది. వీటిలో సిట్రిక్ యాసిడ్, ఇతర రసాయనాలు కలిపి తయారు చేసి హోటళ్లకు సరఫరా చేస్తున్నట్టు వెల్లడైంది. జియాగూడలో నకిలీ పచ్చళ్ల కేంద్రంపై చేసిన దాడిలో పాడైన కూరగాయలు, అతి తక్కువ నాణ్యత గల పదార్థాలతో తయారు చేస్తున్నట్టు నిర్ధారణ అయింది. బోరబండ, సికింద్రాబాద్‌లో పెద్దస్థాయిలో అనధికార యూనిట్లు, గోదాములు బయటపడటం చూస్తే ఇదంతా వ్యవస్థీకృత మాఫియాలా కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, సమాజానికే ముప్పుగా మారుతోంది. కల్తీ ఆహారం కేవలం నాణ్యత సమస్యే కాదు, అది నేరపూరితం.ఇది ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే తప్ప వేరేకాదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికార యంత్రాంగం హడావిడి చేస్తుంది తప్ప, దీనికి శాశ్వత పరిష్కారం చూపడటం లేదు. దాడులు జరిగినప్పుడు తప్ప, ఆ తర్వాత యథావిధిగా సాగడం పరిపాటిగా మారింది. బీఎన్ఎస్, ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కల్తీ ఆహారం లేదా డ్రింక్స్ అమ్మితే కనీసం ఆరునెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించాలి. తీవ్రమైన అనారోగ్యానికి గురైనా, ప్రాణపాయం ఏరపడినా జైలు, లేదా జీవితఖైదు విధించే అవకాశం ఉంది.ఈ లెక్కన ఎంత మందిని శిక్షించారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? వేళ్లపై లెక్కకట్టేలా కూడా ఉండవంటే అతిశయోక్తికాదేమో!ఇలా చూస్తే పచ్చళ్లు, పేస్ట్‌లు వంటి రోజువారి ఆహార పదర్థాలన్నీ కల్తీకి గురవుతున్నాయి. అంటే, మన ప్లేట్‌లో పడే ప్రతిపదార్థం కూడా ఇప్పుడు అనుమానాస్పదంగా మారుతోంది. ఇందులో వినియోగదారుల పాత్రను కూడా తీసిపారేయలేం. తక్కువ ధరల ఆశతో నాణ్యత లేని ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఈ నకిలీ దందాను మనమే ప్రోత్సహిస్తున్నట్టు అవుతోంది. సరైన ప్రమాణాలు ఉన్న ఉత్పత్తులను ఎంపిక చేయడం, ప్యాకింగ్ తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తించడం, తయారీ లేబుళ్లను గమనించడం అత్యంత అవసరం. కల్తీ ఆహార దందాను అరికట్టాలంటే కేవలం దాడులు సరిపోవు. కఠినమైన శిక్షలు వేగవంతమైన న్యాయప్రక్రియ, ప్రజల్లో అవగాహన- ఈ మూడు కలిసొస్తేనే ఫలితం ఉంటుంది. లేదంటే 'కల్తీ ఆహారం' అనే ముప్పు మన సమాజాన్ని నిశ్శబ్దంగా కబళిస్తూనే ఉంటుంది.

## బిజెపి ఆధ్వర్యంలో
# ఆర్డీవో కు వినతి పత్రం

### -బిజెపి అధ్యక్షులు వస్కుల సుధాకర్

**దేవరకొండ మార్చి 23( మహాప్రభ )**
భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్క హామీ కూడా నేటి వరకు పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు, యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ



నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా భూ సమస్యలకు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు, ప్రభుత్వంపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు తీవ్ర నిరాశ మిగిలిందని ఆయన వ్యక్తం చేశారు, రైతులకు ఇచ్చిన రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన దైనందిని స్థితి ఏర్పడిందని తెలిపారు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ఆదాయపత్రాల విషయంలో ఆలస్యం అవుతుందని తెలిపారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తక్షణమే నెరవేర్చి ప్రజలకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సీనియర్ నాయకులు నక్క వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాళ్ల వెంకటేశ్వర్లు యాదవ్, ఉప్పల వెంకటేష్, జల్ది భాస్కర్, రెడ్డి శంకర్, పట్టణ కోశాధికారి నీలా సుమన్, తిరుపతి గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, పున్న వెంకటేశ్వర్లు, పులిపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచల రాములకి గజ్వేల్ నుండి కదలిన గోటి తలంబ్రాలు

-కళాశాలతో గోటి తలంబ్రాలు భారీ ఊరేగింపు
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలో పాల్గొన్న లక్షల మంది
- ఈసారి 300 లో ల తలంబ్రాలు: రామకోటి రామరాజు

**దుబ్బాక -మార్చి 23( మహాప్రభ )**
భద్రాచలం సీతారాముల కళ్యాణానికి ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలు అందిస్తుంది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. ఈ సంవత్సరం 3 క్వింటాళ్ల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టింది. సోమవారం నాడు కృష్ణలయంలో మహిళలందరూ కళాశాలలో గోటి తలంబ్రాలు నింపి ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించి భద్రాచలం వెళ్తున్న రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం మహిళా భక్తులు మాట్లాడుతూ మేము వెళ్లలేకున్న మా



తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమే అన్నారు. ఇంతటి భాగ్యాన్ని మాకు ప్రతి సంవత్సరం కలగజేయాలని కోరారు. వ్యక్తురత్నం జాతీయ అవార్డు గ్రహీత శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు గత కొన్ని నెలల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని తలంబ్రాల దీక్ష నిర్వహించి సమూహశీకంగా కూర్చున్న బెట్టి ప్రతి భక్తునిచ్చే రామనామ స్మరణ చేయించి గోటితో వడ్లను 3 క్వింటలకు పైగా ఒలిపించి భద్రాచల కళ్యాణానికి అందిస్తున్నామన్నారు, గతసారి 20 కిలోలు, 150 కిలోలు 250 కిలోలు, కళ్యాణానికి ఇచ్చామని ఈ సంవత్సరం 300 కిలోలు, గోటి తలంబ్రాలు ఇస్తున్నామన్నారు.

## యాసంగి సీజన్ ధాన్యం
# కొనుగోలుకు సన్నాహాలు చేయాలి.

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**మెదక్ జిల్లా మార్చి 23( మహాప్రభ )**
జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల



ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెదక్ జిల్లాలో వన మహోత్సవంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిక అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి , ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

**శివ్వంపేట, మార్చి 23( మహాప్రభ )**
నర్సాపూర్ శాసన సభ్యులు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దొంతి గ్రామానికి చెందిన జయప్రద తండ్రి లక్ష్మీ నరసయ్య మరియు చిన్నగారి పెద్ద కృష్ణ తండ్రి రాములు గార్లకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారికి చెక్కుల ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శివంపేట మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చే రూపాయలు వారికి ఎంతో గాను



ఉపయోగపడతాయని అన్నారు. మరియు బాధితుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు రావాడం లో స్థానిక ఎమ్మెల్యే కృషిచేసి వారికి ఈరోజు ఇప్పియడం జరిగినది కావునా దొంతి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. కొదస్ స్వామి , తుడుం రాములు , చాకలి దశరథ, మంగలి శ్రీనివాస్ ,సత్యనారాయణ, లాబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జిల్లా మార్చి 23( మహాప్రభ )**
జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.
సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు.
పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు.
పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 92.61 లక్షల CMRF చెక్కుల పంపిణీ.

**- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ మార్చి 23( మహాప్రభ**
దేవరకొండ నియోజకవర్గం లోని పేదల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ పాలు నాయక్ అన్నారు, CMRF నుండి మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు, మొత్తం 251 మంది బాధితులకు రూ. 92,61,000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు, ఆపద కాలంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా -23మార్చ్ (మజాప్రభ )**
సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం...... దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 27 గ్యాస్ సిలిండర్లు సీజ్



**దేవరకొండ మార్చి 23( మహాప్రభ )**
దేవరకొండ లో చికెన్ సెంటర్లు, హోటల్స్, బేకరీలలో సివిల్ సప్లై అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు, వారి నుండి 27 (3 ఫుల్.24 ఖాళీ ) సిలిండర్లను సీజ్ చేసి గ్యాస్ గోదాములలో భద్రత నిమిత్తం అప్పగించారు, వాణిజ్య సంస్థల వారు అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్లను వాడవద్దని హెచ్చరిక చేశారు, ఈ తనిఖీ లో సివిల్ సప్లై అధికారులు, ఓ ఎస్ టి, బి, అంజయ్య, ఈ టి సి టీం, సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచులు




**దుబ్బాక మార్చి 23( మహాప్రభ )**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చికోడు గ్రామ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంఘం ప్రభాకర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని సోమవారం దుబ్బాక మండలం మాజీ సర్పంచులు పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన ప్రభాకర్ తండ్రి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. పరామర్శించిన వారిలో గంభీర్ పూర్ మాజీ సర్పంచ్ కరికే భాస్కర్, ఆరేపల్లి మాజీ సర్పంచ్ శెట్టి కృష్ణంరాజు, వారితో పాటు మిద్దె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ఘన నివాళి**



**మెదక్ జిల్లా మార్చి 23( మహాప్రభ )**
భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95,వ వర్ధంతి సందర్భంగా(ఎ ఐ యస్ ఎఫ్ ) అఖిల భారత విద్యార్థి సమాఖ్య సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పాపయ్య ఆధ్వర్యంలో పాపన్న పేట్ మండల కేంద్రములో వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ సమానత్వం సామాజిక న్యాయం కోసం విద్యార్థి,యువత విప్లవ మార్గంలో వెళ్లే అవసరం వుందన్నారు. అన్యాయం అసమాన తలపై మౌనం వీడకుండా ప్రతిఘటననే మన స్వరంగా మార్చుకోవాలని విప్లవ సిద్ధాంతాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో భవాని కవిత, రాణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 50వ సారి రక్తదానం చేసిన బోనగిరి శివకుమార్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
**మార్చి 23( మహాప్రభ )**
అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే రక్తదానంలో మరో మైలురాయి చేరుకున్నారు రక్తదాతల సేవ సమితి అధ్యక్షుడు బోనగిరి శివకుమార్. కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనీమియాతో చికిత్స పొందుతున్న దోమకొండకు చెందిన పండరి కి అత్యవసరంగా ఓ పాజిటివ్ గ్రూప్ రక్తం మూడు యూనిట్లు అవసరమైంది. విషయం తెలుసుకున్న శివకుమార్ వెంటనే స్పందించి తన 50వ సారి రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సేవ సమితి ప్రతినిధి శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ, శివకుమార్ గత 20 సంవత్సరాలుగా నిరంతరం రక్తదానం చేస్తూ, 24 గంటలు అందుబాటులో ఉండి అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 20 వేల మందికి రక్తం అందించి అనేక ప్రాణాలను కాపాడిన ఆయన నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ప్రతినిధులు రంజిత్, మనోజ్, రోగి కుటుంబ సభ్యులు మరియు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.


# డివిజనల్ స్థాయిలో దళిత, గిరిజనుల సమస్యలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలి

**--ఆర్డీవో వి. దేవేందర్ రెడ్డి**



**మార్చ్ 23 తిరుపతి జిల్లా(సూళ్లూరుపేట) మహా ప్రభ**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ఎంపీడీవో కార్యాలయం నందు డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ లోని అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్డీవో మాట్లాడుతూ వచ్చిన సమస్యను త్వరతిగతిన పరిష్కరించి అదే సమస్య మూడు నెలల తర్వాత జరిగే కమిటీ మీటింగ్ లో పునరావృతం కాకుండా చూసుకోవాలని, డివిజన్ లోని రెవెన్యూ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు, దళిత, గిరిజన గ్రామాలలో ఉన్న చిన్నపాటి సమస్యలను గుర్తుతెరిగి వేను వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కమిటీ జిల్లా మెంబర్ అరవ పార్వతయ్య మాట్లాడుతూ డివిజన్ లోని మండల స్థాయి అధికారులు స్పెషల్ గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, వచ్చిన సమస్య మళ్ళీ పునరావృత్తం కాకుండా చూసుకోవాలని సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎల్ డిఓ జాలి రెడ్డి, 11 మండలాల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, పోలీస్, ఫైర్ సిబ్బంది, డివిజన్ స్థాయి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీలో రెండో వార్డులో కొండచిలువ పాములు హల్చల్



**రామాయంపేట మార్చి 23( మహాప్రభ )**
రామాయంపేట మున్సిపాలిటీ రెండోవాడు కోటిపల్లి లో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు లేక పాములు. కొండచిలువలు తేళ్లు. ఇంట్లోకి వస్తుంది అని ఎస్సీ కాలనీ గల్లి వాసులు తెలిపారు ఇకనైనా మున్సిపాలిటీ వారు వెంటనే స్పందించి వీధిలైట్లు. ఏర్పాటు చేసి వారి యొక్క వార్డులో వెలుతురు ఉండేటట్టుగా చూడాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు. ఎండాకాలం కావడంతో పిల్లలు ఆరుబయట ఆడుకుంటారని కావున వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కు తెలియజేశారు

# ఉత్తమ మహిళా అవార్డు అందుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియా



**కామారెడ్డి జిల్లా**
**- మార్చి 23 (మహాప్రభ)**
హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన శివంగి ఉమెన్స్ పవర్ కార్యక్రమంలో ,ఉత్తమ మహిళా అవార్డును మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి ఆత్మీయ పురస్కారాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రానున్న స్పెషల్ ఇంటెన్సీ వ్ రివిజన్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం..



**మెదక్ జిల్లా -మార్చి 23( మహాప్రభ )**
రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి పాల్గొని మాట్లాడుతూ మెదక్ మండలంలో 64 పోలింగ్ స్టేషన్లకు గాను 64 మంది బూత్ లెవెల్ అధికారులు, హాజరయ్యారని తెలిపారు. అనంతరం ఓటర్ జాబితా తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఫారం -6, 7, 8ల ప్రాధాన్యత, ఓటర్ల నమోదు విధానం, ఓటర్ జాబితాలో కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళిపై అవగహన వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డిప్యూటీ తాసిల్దార్ మహేందర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.




**మెదక్ జిల్లా మార్చి 23( మహాప్రభ )**
మెదక్: చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్హెచ్ఓలతో నేరుగా ఫోన్లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ట్యాంక్‌పైకి ఎక్కిన యువతిని రక్షించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి,

-60 అడుగుల ఎత్తులోకి ఎక్కి ధైర్యంగా కౌన్సెలింగ్,
-సురక్షితంగా కిందికి దించిన అధికారులు,





**కామారెడ్డి జిల్లా – మార్చి 23 (మహాప్రభ)**
మహమ్మద్‌నగర్ మండలం బుర్గల్ గ్రామంలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. కుటుంబ విభేదాల నేపథ్యంలో స్రవంతి అనే యువతి గ్రామంలోని సుమారు 60 అడుగుల ఎత్తైన స్థిర నీటి ట్యాంక్‌పైకి ఎక్కింది. సమాచారం అందుకున్న వెంటనే బాన్సువాడ సబ్ కలెక్టర్ డా. కిరణ్మయి, ఐఏఎస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆమె స్వయంగా ధైర్యసాహసం ప్రదర్శిస్తూ ట్యాంక్‌పైకి ఎక్కి యువతితో మాట్లాడారు. ఓదార్చుతూ కౌన్సెలింగ్ నిర్వహించి, నమ్మకం కల్పించి సురక్షితంగా కిందికి దిగేలా చేశారు. ఈ ఘటనలో ఎల్లారెడ్డి ఫైర్ స్టేషన్ సిబ్బంది, పోలీసులు, గ్రామ సర్పంచ్, స్థానిక పెద్దలు సమన్వయంతో సహకరించారు. యువతిని ఎటువంటి ప్రమాదం లేకుండా కిందికి దించారు. ప్రస్తుతం ఆమె సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ డా. కిరణ్మయి చురుకైన స్పందనతో యువతిని రక్షించడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష

-రూ.15,000 జరిమానా విధింపు:
-యెల్లారెడ్డి పోలీసుల కృషితో న్యాయం సాధనం:
-చిన్నారులపై నేరాలకు చట్టం కఠిన హెచ్చరిక;

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
**(మహా ప్రభ దినపత్రిక) మార్చి 23**
చిన్నారులపై దారుణాలకు పాల్పడితే చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని యెల్లారెడ్డి పోలీసులు మరోసారి నిరూపించారు. 2021లో జరిగిన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15,000 జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసును సాక్ష్యాధారాలతో బలంగా నిలబెట్టి బాధితురాలికి న్యాయం అందించిన పోలీసులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ అభినందించారు.
పిల్లల రక్షణే మా ప్రాధాన్యత ఆపదలో ఉన్నవారు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలి' అంటూ ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు.

**ఘటన వివరాలు;**
2021 మార్చి 21న సాతెల్లీ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్కూల్‌కు సెలవు ఉండటంతో



బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, అదే గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ (30) ఆమెను బలవంతంగా తన ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు.
సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లికి బాలిక జరిగిన విషయాన్ని తెలియజేయడంతో, బాధితురాలి తల్లి యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేశారు.

**సాక్ష్యాలతో బలమైన కేసు**
పోలీసులు బాధితురాలు, కుటుంబ సభ్యులు, స్థానికులను విచారించి, వైద్య నివేదికలు సహా అన్ని ఆధారాలను సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారణలో సాక్ష్యాలు పరిగణనలోకి తీసుకున్న జిల్లా న్యాయమూర్తి డా. జి.ఎ.ఎ= వరప్రసాద్, నిందితుడి పై ఆరోపణలు రుజువయ్యాయని తేల్చి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

**పోలీసుల కృషికి ప్రశంసలు**
ఈ కేసును సమర్థంగా విచారించిన అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఇస్మాయిల్, డీఎస్పీ కె. శశాంక్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. శేషు, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ బి. మహేష్, సీఐ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ జి. సాయిలును ఎస్పీ, అభినందించారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు:

-జిల్లాలో ఒకే రోజు 105 మందికి కోర్టు శిక్షలు
-05 మందికి రెండు రోజుల జైలు శిక్ష, 9 మందికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1,27,500 జరిమానా విధింపు,
-మీ భద్రతే మా లక్ష్యం.. మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
-రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం -
- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర, ఐపిఎస్

**కామారెడ్డి జిల్లా -మార్చి 23( మహాప్రభ )**
కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పెద్ద సంఖ్యలో వాహనదారులు పట్టుబడ్డారు.
వీరిలో 105 మందిని సోమవారం రోజున పోలీసులు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది. 05 మందికి రెండు రోజుల జైలు శిక్ష, 9 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించగా,



మిగిలిన వారికి కలిపి మొత్తం రూ. 1,27,500 జరిమానా విధించడం జరిగింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి మరియు ఇటువంటి బాధ్యతారాహిత్యపు పనులను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, తోటి ప్రయాణికుల మరియు పాదచారుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పెట్టడమేనని తీవ్రంగా హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేసుకోవద్దని ఆయన వాహనదారులకు సూచించారు. ఒక వ్యక్తి చేసే ఈ చిన్న పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.
"మీ భద్రతే మా లక్ష్యం" అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా ఉంటుంది"

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్చంద్ర

**కామారెడ్డి జిల్లా మార్చి 23( మహాప్రభ )**
అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ కార్యాలయం నుండి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి పుట్టినరోజున ఒక మొక్క






నాటడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. "అటవీ సంరక్షణే దేశ సంరక్షణ" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణపై కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ప్రాణవాయువు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. అడవులు, చెట్లు మన జీవనాధారాలు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు.
అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపల్ తదితర అధికారులు పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. పోలీస్, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సమావేశం లో సారధి కళాకారులు తమ గీతాలతో "చెట్టూ చెట్టమ్మను నేను... చెట్టును నేనురా... మనిషి మనుగడకు జీవం పోసే అమ్మ" వంటి నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ సంరక్షణ, పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు.



క్యూట్ స్మైల్‌తో కవ్విస్తున్న కుర్ర భామ ఇవానా.




## రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.



## రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

### 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్



తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే డయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.

## ఒంటరిగా కూర్చుని ఏడ్చేదాన్ని

కెరీర్ ప్రారంభంలో కథానాయిక శ్రీలీలను ట్రోలింగ్స్ చాలా ఇబ్బంది పెట్టాయట. ఈ కారణంగా ఓ దశలో ఆమె కన్నీటి పర్యంతం అయ్యిందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించింది శ్రీలీల. 'నేను చాలా సెన్సిటీవ్. అందుకే కెరీర్ తొలినాళ్లలో నాపై వచ్చిన ట్రోల్స్ చూసి తట్టుకోలేకపోయాను. ఒంటరిగా కూర్చొని ఏడ్చేదాన్ని. ఓ దశలో అవి శృతిమించడంతో నా మనసంతా నిరాశ అలముకుంది.సినిమాలు నా ఒంటికి పడవని నిర్ణయానికి వచ్చేసి, ఆ విషయాన్ని అమ్మకు చెప్పాను. కాలేజ్‌కెళ్లి చదువుకుంటానన్నాను. అప్పుడు అమ్మ చెప్పిన మాటలు నాలో మార్పుని తెచ్చాయి. 'నీ గురించి వాళ్లు అంత సమయాన్ని వృధా చేసుకుంటున్నారంటే నువ్వు ఎదిగావని అర్థం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప హీరోయిన్ కాలేరు. ఈ ఫేమ్ తేలిగ్గా రాదు.. అర్థం చేసుకో..' అని అమ్మ నచ్చజెప్పింది. అప్పట్నుంచి ట్రోల్స్‌ని చదవడం, చూడటం మానేశా. నెగిటివ్ కామెంట్స్‌ని ఎలా డీల్ చేయాలో నేర్చుకున్నా' అంటూ తనలో వచ్చిన మార్పు గురించి గర్వంగా చెప్పుకున్నది శ్రీలీల.

## బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

## క్రేజీ కాంబినేషన్ కుదిరిందా?



ఏడాదికి రెండు సినిమాలు చేయాలని బాలకృష్ణ గట్టిగా ఫిక్సయ్యారు. అందులో భాగంగానే గత ఏడాది డాకూమహరాజ్, అఖండ 2 చిత్రాలతో ప్రేక్షకుల్ని పలకరించారాయన. ప్రస్తుతం మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలకృష్ణ నటిస్తున్న చిత్రం ఈ ఏడాది దసరాకి విడుదల కానుంది. ఆ వెంటనే, డిసెంబర్‌లోకానీ, సంక్రాంతికి కానీ మరో సినిమాను విడుదల చేయాలనే తలంపుతో ఉన్నారు బాలకృష్ణ.అందులో భాగంగానే దర్శకుడు వివేక్ ఆత్రేయ కథకు ఓకే చెప్పినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మైత్రీ మూవీమేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనున్నది. అయ్యప్పన్ కొషియం, తుడరుమ్, కొత్తలోక, సరిపోదా శనివారం చిత్రాలకు అద్భుతమైన సంగీతాన్ని అందించిన జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహించనున్నారట. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com